# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

## జిల్లా అనుబంధం

బుధవారం,ఏప్రిల్,02,2025 పేజీలు : 8


### దైవదర్శనానికి వెళ్తూ మృత్యువాత

చేవెళ్ల, ఏప్రిల్ 01(ప్రజాదర్బార్ ) చెందిప్ప మరకత శివాలయానికి ద్విచక్ర వాహనం పై వెళ్తూ వృక్షాన్ని ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. చేవెళ్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల గ్రామానికి చెందిన దివ్య,ఆమె భర్త సాయికుమార్ (38) చెల్లెలు దీపికలు మంగళవారం మధ్యాహ్నం చేవెళ్ల నుంచి శంకర్పల్లి మండలం చందిప్ప గ్రామంలోని శివాలయానికి వెళుతుండగా బండారి శ్రీనివాస్ కాలేజ్ దగ్గర కు రాగానే ద్విచక్ర వాహనం అదుపుతప్పి వృక్షం ఢీకొనడంతో సాయికుమార్ కు తలకు, ఇతర శరీర భాగాలకు దీపికకు స్వల్ప గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన సాయికుమార్ ను చేవెళ్లలోని పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

# బెట్టింగ్ పై ఉక్కు పాదం

# బెట్టింగ్ యాప్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## అదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఇద్దరిపై బెట్టింగ్ కేసు నమోదు-బెట్టింగ్ నిర్వహించినా, ప్రోత్సహించినా వారిపై కఠిన చర్యలు :ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రజా దర్బార్ , ఏప్రిల్ 01, 2025: యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, నిషేధిత ప్లే కార్డ్స్, గేమింగ్ యాప్‌లకు, ఐపియల్ బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మంగళవారం ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో తెలిపారు. జతీ.చీశీ. 139/2025 U/Sec. TS గేమింగ్ చట్టం యొక్క 9(1) నిన్న అంటే 31.03.2025 నాడు 18.35 గంటలకు . అశోక్) HC-2195, PC-3147తో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, ఆదిలాబాద్‌లోని DIET గ్రౌండ్‌లో కొందరు వ్యక్తులు ఆన్‌లైన్ (CRICBET99 యాప్) IPL బెట్టింగ్ ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే నేను %ఎజ ధ్రూజ% తో కలిసి ఆదిలాబాద్‌లోని DIETకి పరుగెత్తగా, ఒకరు జోగు సాయికుమార్, : పోచన్న, వయస్సు: 24 సంవత్సరాలు, కులం: మూనూరు కాపు, Occ: బైక్ మెకానిక్, R/o. కచ్చకంటి గ్రామం, ఆదిలాబాద్. ఓపెన్ ప్లేస్ డైట్ గ్రౌండ్ ఏరియాలో 18.45 గంటలకు ఆన్‌లైన్ ద్వారా ఐపీఎల్ మ్యాచ్ బెట్టింగ్ నిర్వహిస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. విచారణలో A2, A–1 అని ఒప్పుకున్నాడు. షేక్ సజీద్ షేక్ హనీఫ్, వయస్సు: 24 సంవత్సరాలు, కులం: ముస్లిం, Occ: బైక్ మెకానిక్, R/o. రామై విలేజ్, ఆదిలాబాద్ కమిషన్ నేరం చేసి తన నేరాన్ని అంగీకరించాడు. మరియు A1 ఫోన్‌ను పరిశీలించగా, అతను ఆన్‌లైన్ బెట్టింగ్ CRICBET 99 యాప్‌లో నమోదు చేసుకున్నట్లు మరియు A2 నుండి డబ్బు తీసుకుంటున్నట్లు కనుగొనబడింది. ఈ మేరకు ఈరోజు అతడిని అరెస్టు చేశారు. వెంటనే నేను A1 మరియు A2 నిందితుల ఒప్పుకోలు మరియు స్వాధీనం పంచనామాను నమోదు చేసాను. అనంతరం వీరి వద్దనుండి రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు అని, తక్కువ సమయంలో సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, ప్రజలు విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లకు బానిసలుగా మారి, అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని, ఆన్నారు. ఆన్లైన్ బెట్టింగ్, ప్లే కార్డ్, గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.



అలాగే IPL క్రికెట్ బెట్టింగ్స్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని చివరికి సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, బెట్టింగ్ లకు యువత దూరంగా ఉండాలని తెలిపారు. బెట్టింగ్ నిర్వహించే వారిపై పోలీస్ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు. అలాగే ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల పై ప్రవర్తన పై నిఘా పెట్టాలని, ప్రతి రోజూ పిల్లలు వారు చేస్తున్న పనుల గురించి ఆరా తీయాలని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్ యాప్స్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై బెట్టింగ్ ప్రోత్సహించిన, నిర్వహించిన, బెట్టింగ్ పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ ల నిర్వహకుల మార్గదర్శకంలోనే బెట్టింగ్ లు ఆపరేట్ చేయబడతాయని, బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దనీ, ఎస్పీ సూచించారు. బెట్టింగ్ యాప్ ల డౌన్ లోడ్ ద్వారా ప్రజల వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు, సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్ళే అవకాశం ఉన్నందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, బెట్టింగ్ సంబంధిత సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని, ఇన్ఫర్మేషన్ అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐ బి సునీల్ కుమార్, కరుణాకర్, ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యంతో ప్రతి పేద కుటుంబానికి కడుపు నింపాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్ష

### - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి : రాష్టంలోని ప్రతి నిరుపేద కుటుంబ కడుపునింపాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణి చేస్తుందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కృషి చేస్తుందని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం స్పష్టంచేశారు. పౌరసరఫరాల శాఖ తెలంగాణ ప్రభుత్వం ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవంకి ముఖ్యఅతిథిగా హాజరై, కూకట్ పల్లి నియోజకవర్గంలో బాలాజీనగర్, అల్లాపూర్ డివిజన్ లలో డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, ఎండి మొయినుద్దీన్ ఆధ్వర్యంలో పలు రేషన్ షాప్ లలో తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళలకు సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యంను అందించాలనే గొప్ప ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి చేసి ఉగాది పర్వదినాన పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. సన్న బియ్యం అంటే కేవలం ధనవంతుల తినే ఆహారంగా వుండే, పేదవాడికి అందని ద్రాక్షగా ఉన్న సన్నబియ్యం. అన్నం అంటే పేదలు కేవలం పండుగల సమయంలో తినే రోజులు పోయాయి, నేడు ప్రతి గృహంలో సన్నబియ్యం. ఇది పేదల పక్షం, సంక్షేమ ప్రభుత్వ విజయం. ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ, రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సువర్ణ పాలనను సీఎం రేవంత్ రెడ్డి గారు అందిస్తున్నారని, గత %దీ=ూ% ప్రభుత్వం మిగులు రాష్టాన్ని అప్పుల రాష్తంగా చేసినప్పటికీ, గడిచిన 10ఏళ్లలో విధ్వంసం సృష్టించినప్పటికీ అన్నింటీని అదిగమించి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. మంచి పని చేస్తే మమ్మల్ని అభినందించాల్సింది పోయి, బీజేపీ కోడి గుడ్డు మీద ఈకలు పీకే రాజకీయం మొదలుపెట్టింది అన్నారు. పండుగ రోజు కూడా పచ్చి అబద్దాలతో బీజేపీ కి చెందిన కేంద్రమంత్రి ఒక్కరు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించారు. రేషన్ షాపులో మోదీ ఫోటో పెట్టాలని అయన వితండవాదం చేస్తున్నారు. బీజేపీ భాగస్వామిగా ఉన్న పక్క రాష్టంలో కేవలం ముఖ్య మంత్రి ఫోటో ఉంది కానీ ప్రధాన మంత్రి మోదీ లేదనే విషయం తెలియనిది కాదు,



## భూ భారతి చట్టంతోనే

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**- తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి లచ్చిరెడ్డి- ప్రజా ప్రభుత్వంలో భూ సమస్యలు లేని గ్రామాలే మా లక్ష్యం- గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ బలోపేతం కోసమే 10,954 మంది జీపీఓల నియామకం- మా ఆత్మగౌరవం కాపాడిన ప్రజా ప్రభుత్వానికి, జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డికి రుణపడి ఉంటాం- జీపీఓల రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు**





ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 1 (ప్రజాదర్బార్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న 'భూ భారతి చట్టం'తోనే భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి అసలైన మార్గమని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి అభిప్రాయపడ్డారు. మంగళవారం ఖమ్మంలోని ఎన్ ఎస్ పీ గెస్ట్ హౌస్ లో గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు సారథ్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "భూ భారతి చట్టం" ను సమర్థవంతంగా నిర్వహించుకోవడానికి ప్రజా ప్రభుత్వం 10,954 గ్రామపాలన అధికారుల పోస్టులను మంజూరు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తిస్థాయిలో రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని లచ్చిరెడ్డి అన్నారు. ప్రధానంగా భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో పాటు భూ భారతి చట్టం-2025తో రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాంది పలికిందని లచ్చిరెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని సుమారు 70లక్షల మంది రైతులకు క్షేత్రస్థాయిలో రైతులకు, ప్రజలకు సేవలందించేందుకు 10,954 మంది గ్రామపాలన అధికారుల పోస్టులను మంజూరు చేశారని తెలిపారు. పూర్వ వీఆర్వోలు, వీఆర్ఏలను మళ్లీ మాతృసంస్థలోకి తీసుకురావడానికి సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుని పూర్వ వీఅర్వోలు, వీఆర్ఏ ల కుటుంబాలలో వెలుగులు నింపారని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల ఏర్పాటు, తహశీల్దార్లు, ఆర్డీఓలు, జేసీలు కోల్పోయిన అధికారాలను భూభారతి చట్టంతో పునరుద్ధరించుకున్నామని లచ్చిరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యం అయిన రెవెన్యూ శాఖను బలోపేతం చేసినందుకు గాను సీఎం రేవంత్‌రెడ్డికి, రెవెన్యూ మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి లచ్చిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో జీఓ నం.317తో రాష్ట్రంలో ఉద్యోగులను చిన్నాభిన్నం చేసిన నేపథ్యంలో ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తలకు సైతం చెట్టుకొక్కరికి పుట్టకొక్కరికి పోస్టింగ్ లు ఇచ్చారు. జేఏసీ ఉద్యమ ఫలితంగా స్పౌజ్, మెడికల్, తదితర కోణాలలో ప్రభుత్వం బదిలీలను చేసిందన్నారు. రాష్ట్రంలో కొత్త డివిజన్లు, కొత్త మండలాలలో పోస్టుల మంజూరు, జూనియర్ అసిస్టెంట్ల నుంచి డిప్యూటీ కలెక్టర్లు వరకు పదోన్నతులు సాధించడం, తహశీల్దార్లు, ఆర్డీఓలు, జేసీలు గతంలో కొల్పోయిన అధికారాలను భూభారతి చట్టం-2025తో పునరుద్ధరణ, పూర్వ వీఆర్ఏలు వేరువేరు జిల్లాలకు బదిలీ అయిన వారిని తిరిగి వారి సొంత జిల్లాకు తీసుకురావడం తెలంగాణ రాష్ట్ర అండతో రాష్ట్ర ఉద్యోగ జేఏసీ ఉద్యోగులకు అండగా నిలిచిందని అన్నారు. 10 ఏళ్ల తర్వాత 330 మందిని అధికారికంగా అవుట్‌సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా నియాకం చేయడం, 670 మంది ఫీల్డ్ అండ్ టెక్నికల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ప్రైవేట్ యాజమాన్యం నుండి ప్రభుత్వ కార్పొరేషన్‌కు బదిలీ చేయడం ప్రస్తుత ప్రజాప్రభుత్వం ఉద్యోగులకు మేలు చేసేలా ప్రభుత్వ పెద్దలతో ఒప్పించామని లచ్చిరెడ్డి తెలిపారు. గ్రామ పాలన ఆఫీసర్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు మాట్లాడుతూ.. గత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా వీఆర్వోలు, వీఆర్ఏలను అన్యాయంగా అర్ధరాత్రి లాటరీ పద్ధతిలో వివిధ శాఖలకు బదిపలీచేసి ఆత్మాభిమానం దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. లచ్చిరెడ్డి సారధ్యంలో వీఆర్వోలకు పూర్వవైభవం సాధించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు డీఎస్ వెంకన్న, మంగీలాల్, సర్వే విభాగం ఉద్యోగుల సంఘం నాయకు లు బుచ్చయ్య, టిజిటీఏ ఖమ్మం, భద్రాద్రి జిల్లా కన్వీనర్ కోట రవికుమార్, టీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, రాష్ట్ర సెక్రటరీ జనరల్ పూల్ సింగ్ చౌహన్, టీజీటీఏ కోశాధికారి శ్రీనివాస్ శంకర్రావు, టిజీటీఏ రాష్ట్ర బాధ్యులు ప్రేమ్ కుమార్, టివిఆర్ఓడబ్ల్యూఏ జిల్లా అధ్యక్షులు చీమల నాగేంద్ర బాబు, ప్రధాన కార్యదర్శి బంక కృష్ణ, వజ్జ రామారావు, కిషోర్ కుమార్, బాలయ్య, వాంకుడోత్ వెంకటన్న, షేక్ జానీ మియా, పద్దం వెంగళరావు, పాయం వెంకటేశ్వర్లు, హైమత్, బంక భాస్కర్, బాలరాజు, శాంతారావు, ఆర్. వెంకటేశ్వర్లు, నక్క భాస్కర్, కె పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానస్పద మృతికి నిరసన...

### - జిల్లా కేంద్రంలో శాంతియుతంగా నిరశన ర్యాలీ,

గద్వాల జిల్లా ప్రతినిధి 1ఏప్రిల్ (ప్రజా దర్బార్): గద్వాల జిల్లా కేంద్రంలో క్రైస్తవ సంఘాలు పాస్టర్ ప్రవీణ్ అభిమానులు వేలాదిగా తరలివచ్చి శాంతియుతంగా భారీ నిరసన ర్యాలీనితో పాస్టర్ ప్రవీణ్ అనుమానాస్పద మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిజనిజాలు నిగ్గుతేల్చి దోషులను ఎంతటి వారైనా కఠినంగా చర్యలు తీసుకొని శిక్షించాలని, ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో మరోసారి జరగకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో క్రైస్తవులు పాస్టర్ ప్రవీణ్ మృతిపట్ల ఆయన చేసిన బైబిల్ వాక్యం..రూపంలో మతాలతో సంబంధం లేకుండా మానిషిని మనిషిగా గౌరవించాలని ఆయన ఆధ్యాత్మిక సేవలనుకొనియాడుతూ పాటల రూపంలో బైబిల్ నుండి వాక్యం.. రూపంలో నినాదాలతో పాస్టర్



ప్రవీణ్ పగిడాల మృతి పట్ల క్రైస్తవులు తమ మదిలో స్మరించుకుని ఐదు నిమిషాలు మౌనం పాటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. టీచర్ఆర్.మోహన్,హనుమంతు,ఉదయ్ కిరణ్టీచర్, ఇమాన్యుల్,మాజీ ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు రంజిత్ కువార్,చిన్న పాడు దండోరాఆంజనేయులు,ఎమ్మార్పీఎస్ అశోక్,గంజిపేట పాల్, జంషెడ్ ఆనంద్, జంషెడ్ ప్రవీణ్, జంషేడు నరసింహ,తిమోజి, మోషే,దేవరాజ్, హనుమన్న, అంజి, జీవరత్నం,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బంజారా భాష గోర్ బోలి ని భారత రాజ్యాంగంలోని

# 8వ షెడ్యూల్ లో చేర్చాలని జాతీయ స్థాయిలో పోరాటని సిద్దం

## - కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో తక్షణమే ప్రవేశపెట్టి అమలు చేయాలి

## - లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు - మూడవత్ రాంబాల్ నాయక్ పిలుపు

షాద్ నగర్ 1 ఏప్రిల్ (ప్రజాదర్బార్):- లంబాడీల భాష సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ స్థాయిలో పోరాటానికి అవుతున్నది, రాష్ట్ర కమిటీ ఎన్నో రోజులుగా పోరాటం చేస్తూనే ఉన్నది లంబాడీల భాష గోర్ బోలిని భారత రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ ఉద్యమాన్ని నడిపిస్తూ ఉన్నది గోర్ బోలి భాషను 8వ షెడ్యూల్ చేర్చడం వల్ల బంజారా భాష గోర్ బోలి, వారి పండుగలు, సంస్కృతి, ఆటలు పాటలు, తీజ్ లాంటి వేడుకలు లంబాడీల చరిత్రలు లిఖించబడుతాయి. వీడియో రూపంలో, ఆడియో రూపంలో వారి చరిత్రను సంస్కృతిని రక్షించుకోవడంతో పాటు కనుమరుగు కాకుండా కాపాడే అవసరం ఉ ంటది కావున భారత రాజ్యాంగంలో8వ షెడ్యూల్లో లంబాడీ భాషా చేర్చాలి అంటే 15 రాష్ట్రాలు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తే కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో వన్ బై థర్డ్ మెజార్టీతో పార్లమెంట్లో అమోదం చేస్తే రాబోయే రోజుల్లో లంబాడీల చరిత్ర పాఠ్యపుస్తకాలు వెలువడుతాయి. లంబాడీల తండాలలో ప్రత్యేకంగా బంజారా భాష పాఠశాలను బోధిస్తారు, యూనివర్సిటీలలో ఒక డి పార్ట్మెంట్ ఏర్పాటు చేసి ఈ డిపార్ట్మెంట్లో పీహెచ్డీలు చేసుకోవడానికి వీలుంటుంది, ప్రతి కళాశాలలో సంస్కృతం ఒక సబ్జెక్టు ఉన్నట్టుగా బంజారా భాష కూడా ఒక సబ్జెక్టుగా ఏర్పాటు అవుతున్నది, భారతదేశంలోనే హిందీ తర్వాత అంత పెద్ద ఎత్తున మాట్లాడే బంజారా భాష గోర్ బోలి భాష ఉన్నది, ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం భారత రాజ్యాంగంలో 8వ షెడ్యూల్లో బంజారా భాష గోర్ బోలిని చేర్చడం కోసం అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అదేవిధంగా గిరిజన భాషలను కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిచిన్న లంబాడి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ తజావత్ బెల్లయ్య నాయక్ గారికి లంబాడి జాతి ఎప్పటికీ రుణపడి ఉంటదని లంబాడి జాతి పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. బంజారా సమాజం యొక్క భాష అయినా గోర్ బోలి నీ రాజ్యా%శీ%గంలోని 8వ షెడ్యూల్ లో చేర్చడం కోసం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు పాస్ చేసి వెంటనే అమలు చేయాలని కోరారు. బంజారాలు తమని తాము గోర్ అని పిలుస్తారు అంటే సొంత ప్రజలు అని అర్థం మరియు వారి భాషని గోర్ బోలి అని పిలుస్తారు. బంజారాలు మాట్లాడే గోర్ బోలి నీ రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్లో చేర్చడం కేవలం ఒక గుర్తింపు మాత్రమే కాదు మన పురాతన భాషను, శక్తివంతమైన వారసత్వాన్ని కాపాడు కోవడానికి మరియు మన రాజ్యాంగం పొందుపరిచిన సమానత్వం మరియు వైవిధ్య సూత్రాలు నిలబెట్టడానికి ఇది పాటుపడుతుంది. మన దేశంలో చారిత్రాత్మకమైన సంచార జాతీ అయిన బంజారాలను గోర్, గోర్ బంజారా, లమాన్, లంబాడి, గోర్ రాజ్ పుత్, నాయక్ మరియు గవార్య వంటి వివిధ పేర్లతో పిలుస్తారు, బంజారాలు దాదాపు 11 రాష్ట్రాలలో 15 కోట్ల మంది గోర్ బోలి భాష మాట్లాడతారు నిజానికి భారతదేశంలో హిందీ తర్వాత అత్యధికమంది మాట్లాడే భాష గోర్ బోలి, అయితే ఈ భాష తీవ్ర ముప్పును ఎదుర్కొంటుంది, గోర్ బోలి కీ లిపి లేకపోయినప్పటికీ దశాబ్దాలుగా మౌఖిక సాహిత్యం ద్వారా జానపద పాటలు, కథల రూపంలో నిరంతరం వారు వారి ప్రత్యేక భాషా, వేషధారణ, సంస్కృతి మరియు సంప్రదాయాలను కాపాడుకుంటున్నారు, కానీ తక్షణ చర్య లేకుంటే మన జాతీయ వారసత్వంలో ఈ అమూల్యమైన భాగాన్ని కోల్పోతాము. గోర్ బోలి అనేది ఒక ప్రత్యేకమైన భాష, గణనీయమైన జనాభా మాట్లాడుతుంది మరియు గొప్ప



సంస్కృతిక వారసత్వాన్ని కలిగి ఉంది. గోర్ బోలికి లిపి లేకపోవడం ఒక అడ్డంకి కాకూడదు ఇలాంటి సవాళ్లు ఉన్నప్పటికీ ఇతర భాషలను రాజ్యాంగంలో చేర్చడం జరిగింది. బంజారా ప్రజల యొక్క భావితరాలు ప్రపంచీకరణ ప్రభావం వల్ల వారి భాష అయిన గోర్ బోలిని మరిచిపోయే ప్రమాదం ఉంది కావున నేను మీ ద్వారా హెూం మంత్రి గారికి గోర్ బోలిని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని కోరుతున్నాను. ఇది కేవలం విజ్ఞప్తి మాత్రమే కాదు ఇది దేశవ్యాప్తంగా బంజారా ప్రజల ఆకాంక్షలను ప్రతిధ్వనిస్తుందన్ని తెలిపారు.

## మంత్రివర్గ విస్తరణలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కు అవకాశం కల్పించాలి: కొత్తపల్లి సైదులు

మిర్యాలగూడ 01 ఏప్రిల్,(ప్రజాదర్బార్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో మొదటిసారిగా నూతనంగా ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన బహుజన గిరిజన సామాజిక వర్గానికి చెందిన ముద్దుబిడ్డ,ప్రజల మన్నలను పొందిన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ను మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన సామాజిక కార్యకర్త వేద న్యూస్ నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ కొత్తపల్లి సైదులు ఈ సందర్భంగా వారు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ బహుజన వర్గానికి ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా నాయకుడు ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం సంతోష కరమని తెలియజేస్తూ వారు ముందు రోజుల్లో పేద ప్రజలకు, బడుగు బలహీన వర్గాల గిరిజన తెగలకు మరిన్ని మంచి సేవలు అందించాలని కోరుతూ భవిష్యత్తులో మరెన్నో అత్యున్నత పదవులు అధిరోహించాలని అలాగే తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించాలని ఆశిస్తున్నామని ఈ సందర్భంగా అన్నారు.



## పేదల ఆకలి తీర్చడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం:ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి



నారాయణపేట జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 1,ప్రజా దర్బార్:జిల్లా కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి,అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వర్ లాంచనంగా ప్రారంభించారు. రాష్ట్రంలోని పేద ప్రజల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ధ్యేయమని పేట శాసనసభ్యురాలు డాక్టర్ పర్ణిక రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఏడవ వార్డులోని అశోక్ నగర్ లో చౌక ధర దుకాణం నెం. 37లో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఐదు మంది లబ్ధిదారులకు సన్న బియ్యం సంచులను తూకం వేసి వారికి అందజేశారు. లిఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి మాట్లాడుతూలి గత ప్రభుత్వం నాసిరకమైన దొడ్డు బియ్యం ఇవ్వడంతో పేదలు దొడ్డు బియ్యం తినలేక దళాలకు అమ్ముకున్నారన్నారు. పేదలకు దొడ్డు బియ్యం ఉపయోగపడటం లేదన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ మంచి ఆలోచనతో పేదలందరికీ ఆకలి తీర్చుతూ నేడు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇదో చారిత్రక పథకమని భవిష్యత్తులో ఏ ప్రభుత్వం వచ్చినా ఈ పథకాన్ని కొనసాగించక తప్పదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న వడ్లు పండించే రైతులకు బోనస్ ఇవ్వడంతో తెలంగాణ రైతులు దేశానికి కాకుండా ప్రపంచంలోని ఇతర దేశాలకు బియ్యం అందించే స్థాయికి ఎదిగారన్నారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణం కు వచ్చిన మహిళలను బియ్యం నాణ్యతను పరిశీలించాలని స్వయంగా ఎమ్మెల్యే మహిళలకు బియ్యాన్ని చూయించారు. ఇవే సన్న బియ్యంతో వండి పెడితే మరోసారి వచ్చి మీ అందరితో కలిసి భోజనం చేస్తానని ఎమ్మెల్యే కోరడంతో కార్యక్రమానికి వచ్చిన మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ తప్పకుండా రావాలన్నారు. లిఅడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూలి గతంలో ఇచ్చే దొడ్డిబియ్యం పక్కదారి పడుతుండడంతో పేదలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నో పోషక విలువలు ఉన్న ఈ సన్న బియ్యంను దళారులకు అమ్మకోకుండా,బియ్యంను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ సైదులు,జిల్లా సివిల్ సప్లై అధికారి బాల్ రాజు, తాసిల్దార్ అమరేంద్ర కృష్ణ , మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి సలీం,మార్కెట్ డైరెక్టర్లు బాయ్ శరణప్ప,తాహెర్ హుస్సేన్,ఆర్టీవో బోర్డు మెంబర్ రాజేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గందె చంద్రకాంత్,మనోహర్ గౌడ్,సుధాకర్,మాజీ కౌన్సిలర్లు బండి రాజేశ్వరి,మహేష్, రమేష్,కోట్ల రవీందర్ రెడ్డి,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.



## హిందూ స్మశాన వాటికలో చెత్త డంపింగ్ యార్డ్ తొలగించండి




అల్వాల్, ఏప్రిల్ 01 (ప్రజాదర్బార్): హిందూ స్మశాన వాటికను కాపాడుకుందామని, స్మశాన వాటికలోని చెత్త డంపింగ్ యార్డ్ లో అక్రమ నిర్మాణాలను చేపట్టవద్దని మంగళవారం మచ్చ బొల్లారం కాలనీ సంక్షేమ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష 17వ రోజు కొనసాగుతుంది. చెత్త డంపింగ్ యార్డ్ వలన తమ ఆరోగ్యాలు పాడవుతున్నాయని, కాలనీలలో భూగర్భ జలాలు కలుషితమైపోయాయని వారు ఆరోపించారు. హిందువుల మనోభావాలను దెబ్బతినే విధంగా హిందూ స్మశాన వాటికలో చెత్త డంపింగ్ యార్డ్ ను తాత్కాలికంగా ఏర్పాటు చేసి, ప్లాస్టిక్ వ్యర్థాల వ్యాపారానికి అక్రమ నిర్మాణాలు చేపట్టడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ స్మశాన వాటికలో నుండి చెత్త డంపింగ్ యార్డ్ తొలగించే వరకు తమ నిరసన దీక్షలు ఆపమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీల మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## 29 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత:ఎస్ఐ వెంకటేశ్వర్లు,



నారాయణపేట జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 1,ప్రజా దర్బార్:నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జలాల్పూర్ గ్రామానికి చెందిన తెలుగు హనుమంతు అనే వ్యక్తి చుట్టుపక్కల గ్రామాల నుండి రేషన్ బియ్యం సేకరించి ఆటోలో 29 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ ను కర్ణాటకకు తరలిస్తుంటే జలాల్పూర్ బస్టాండ్ దగ్గర టాస్క్ ఫోర్స్,నారాయణపేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించి డిటి కాలప్ప పంచనామానంతరం తెలుగు హనుమంతు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎస్ రైస్ ను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.




### ప్రజా సంక్షేమమే ధ్యేయంగా

# ప్రజారోగ్యం దృష్ట్యా సన్నబియ్యం పథకం

### - కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి

కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి :కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజల ఆరోగ్యాన్ని సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా పౌష్టిక విలువలు కలిగిన సన్న బియ్యం పంపిణీని రాష్ట్రవ్యాప్తం గా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిం చారని కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి స్ఫూర్తితో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి సూచన మేరకు, మంగళవారం కూకట్పల్లి నియోజకవర్గంలోని 114 కెపీహెచ్బీ డివిజన్ లోలి డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సీఎం ఆదేశాల ప్రకారం రేషన్ దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. గత పది సంవత్సరాల్లో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వని ఆనాటి (టిఆర్ఎస్ నిన్నటి బి ఆర్ ఎస్ రేపటి



విఆర్ఎస్ పార్టీ) అని మాట్లాడడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అంటే కరీబి హటావో అనే బాటలో నడుస్తుంది. గతంలో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రోటి కపడ ఔర్ మకాన్ అనే నినాదం మీద కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేదల పట్ల వెన్నుదన్నుగా ఉంటుందని కొని యాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవ రావు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఫణీంద్ర కుమార్, బి బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య, రేష్మ, యమునా, దేవ సహాయం రవి, కొమ్ము బాబు, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళ నాయకురాలు యూత్ కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

### గ్రామీణ కళాకారులకు ప్రోత్సాహంగా

# ఏఎమ్ సి మాజీ చైర్మన్ 20వేల విరాళం..

### గతంలో కాలక్షేపానికి యక్షగానాలే కేరాఫ్ అడ్రస్...

మాడుగుల ఏప్రిల్1 ప్రజా దర్బార్మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవి వీధి నాటక ప్రదర్శన నిర్వహిస్తున్న గ్రామస్తులకు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్ రెడ్డి 20 వేల రూపాయల విరాళం అందజేశారు. వీధి నాటకం ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బికెఆర్ మాట్లాడుతూ యక్షగానాలే ఒకప్పుడు కాలక్షేపానికి కేరాఫ్ అడ్రస్ లని ఆనాటి జ్ఞాపకాలను యాదికి తెచ్చేలా మన గ్రామీణ కళాకారులు కృషి చేసినందుకు ప్రోత్సాహంగా విరాళం అందజేసినట్లు



తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, వీధి నాటక నిర్వాహకులు ఏఎమ్ సి మాజీ చైర్మన్ ను శాలువాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ కో - ఆప్షన్ సభ్యులు మారంపల్లి సోమయ్య మాజీ వార్డ్ సభ్యులు బై యాదయ్య అల్వాల మల్లేష్ పల్లె శ్రీను మల్లోజు రవి పుల్లెంల యాదయ్య యువజన కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పనులు ప్రారంభం

పినపాక, ఏప్రిల్ 01, ప్రజాదర్బార్: పినపాక మండల వ్యాప్తంగా గ్రామాలలో వచ్చేది వేసవి కాలం కావడం, పొలం పనులు పూర్తి కావస్తుండటంతో గ్రామీణ అభివృద్ధి శాఖాధికారులు ఉపాధి పనులపై దృష్టి సారించారు. ముందుగా చింతల బయ్యారం, గడ్డంపల్లి, పొట్లపల్లి పలు గ్రామాల్లో ఉపాధి పనులు ప్రారంభమయ్యాయి. మరో వారం రోజుల్లో ప్రతి గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఎంతమందికి పని కల్పించాలి.. ఏయే పనులు చేపట్టాలని అంశంపై అధికారులు ప్రణాళికలు చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన పనులతో పాటు ఏప్రిల్, మే,జూన్ నెలలో చేపట్టే పనుల్లో పెద్ద ఎత్తున కూలీలు పాల్గొనే అవకాశం ఉండడంతో అధికారులు అందుకు తగు ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పొనగంటి శీను, మాజీ ఎంపీటీసీ పొనగంటి శివకృష్ణ, జింక నర్సిమ్మ, సంతోషి, గుండారపు ఏడుకొండలు, రవి, రాము, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం




టేకులపల్లి, ఏప్రిల్01, ప్రజాదర్బార్: ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం పై మంగళవారం బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో టేకులపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మర్ల వరప్రసాద్ గౌడ్, నాయకులు బానోత్ కిషన్ నాయక్, కుమ్మరి కిరణ్ కుమార్, శివ కృష్ణ నాయక్, మాలోతు పూల్ సింగ్ నాయక్, మహిళా అధ్యక్షురాలు రేణుక, చీమల సత్యనారాయణ, బాలాజీ నాయక్, శ్యామ్, మూడ్ బాలు, యువ నాయకులు లాకావత్ వంశీ, సురేష్, బానోతు నరేష్, బానోత్ వీరన్న, మాలోత్ బాలు, లచ్చు నాయక్, ముచ్చ జయరాజ్, భీమ్ జి, తదితరులు పాల్గొన్నారు.

# పేద, వెనుకబడిన వర్గాలకు చేయూతనిచ్చేందుకు సన్న బియ్యం పంపిణీ

## - కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్

కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి : ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టే ఏ పథకమైన ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతీ కార్యకర్త నాయకుడి పై ఉందని కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం ప్రజా పంపిణీ కార్యక్రమాన్ని ఆయన మంగళవారం పార్టీకార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య మూసాపేట యాదవ బస్తీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏదైనా పని అనుకుంటే సాధించి చూపెడతారని అందుకు నిదర్శనం ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అన్నారు. దేశంలో ముందుగా ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ పథకం ద్వారా లక్షల మంది పేద ప్రజలకు ఆర్థికంగా ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. గతంలో లావు రకం బియ్యం లబ్ధిదారులు అమ్ముకునే వారని ప్రస్తుతం ఈ సన్న బియ్యం పంపిణీ ద్వారా అలాంటి పరిస్థితి ఏర్పడదన్నారు. అదేవిధంగా పేద, వెనుకబడిన యువతకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు రాజీవ్ యువశక్తి పథకాన్ని ప్రారంభించారన్నారు. ఈ పథకం ద్వారా రూ.50 వేల నుండి నాలుగు లక్షల వరకు ఆర్థిక సాయాన్ని అందిస్తారని ఇందులో 75 శాతం సబ్సిడీ ఇవ్వడం ద్వారా యువతకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ పథకాన్ని ఉపయోగించుకొని అభివృద్ధి సాధించాలన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్రజలందరూ కార్యకర్తలందరూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి. బండి రమేష్ నాయకత్వం వర్ధిల్లాలి కాంగ్రెస్ జిందాబాద్ అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్



మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నాయకులు, మైనారిటీ నాయకులు, సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజల సహకారం ఉంటే సమస్యలు పరిష్కారం అవుతాయి

అల్వాల్, ఏప్రిల్ 01 (ప్రజాదర్బార్): ప్రజల సహకారం ఉంటే సమస్య పరిష్కారమవుతుందని, అల్వాల్ సర్కిల్ పరిధిలోని ఎన్నో సమస్యలున్నాయని మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బోయినపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మచ్చ బొల్లారం స్మశాన వాటికలో అక్రమ డంపింగ్ యార్డు తొలగింపుకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేస్తున్న కృషికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. డంపింగ్ యార్డులో ప్లాస్టిక్ దందా నిర్వహించడం కోసం హిందూ స్మశానవాటికను కబ్జా చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఏకంగా చెత్తలోనే కూర్చుని ఎమ్మెల్యే ధర్నా చేయడంతో మచ్చబోల్లారం డంపింగ్ యార్డు సమస్య రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వెళ్లిందని స్థానికులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ భూములను రక్షించాల్సిన భాధ్యత ప్రజల పై ఉందని, ప్రజలు కూడా ముందుకు రావాలని, తను చేస్తున్న పోరాటంలో ప్రజలు కూడా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు డోలీ రమేష్, అనిల్ కిషోర్ గౌడ్, శరణ్గి గిరి, స్థానికులు ఉన్నారు.




# నారాయణపేటజిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు,:ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 1,ప్రజా దర్బార్:శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ నెల రోజుల పాటు 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉంటుందని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... 30 పోలీస్ ఆక్ట్ ఏప్రిల్ 30 తేది వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు,ఊరేగింపులు, ధర్నాలు,ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు,బహిరంగ సభలు,ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు.అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు,జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు.సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను,మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు.చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు.నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ



పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

# హిందూ ధార్మిక సంస్థల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా - టీం సాయి ప్రసాద్

అల్వాల్, ఏప్రిల్ 01 (ప్రజా దర్బార్): హిందూ ధార్మిక సంస్థల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని, అలాగే దేవాలయ అభివృద్ధి మరియు నిర్వహణకు అవసరమైన సాయం అందించేందుకు ఎప్పుడైనా అందుబాటులో ఉంటానని బీజేవైఎమ్ జాతీయ కోశాధికారి టీం సాయి స్థాపక సభ్యుడు పిఎం సాయి ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ పరిధి మధురా నగర్ లోని శ్రీ వరసిద్ధి మహాగణపతి దేవాలయానికి రూ 50 వేల1 ల చెక్కును విరాళంగా దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు ఈ సహాయాన్ని హర్షిస్తూ, ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక పరిరక్షణలో ఇలాంటి విరాళాలు ఎంత



ముఖ్యమైనవో వివరించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, పద్మిని, అజిత్ సాయి, కవిత, శాస్త్రి, రాజేంద్ర, దేవేంద్ర, భక్తులు, స్థానిక బీజేపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల లో ఘనంగా రంజాన్ వేడుకలు



చేవెళ్ల, మర్చి 31(ప్రజాదర్బార్): రంజాన్ పర్వదినం వేడుకలను చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలో ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గ్రామంలోని ఈద్గాలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ వేడుకను పురస్కరించుకొని అవలంబించాల్సిన పద్ధతులను వివరించారు. ఈ సందర్భంగా ముస్లింలకు స్థానిక జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి,చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి లు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ అల్లా అందరికీ శాంతి, శ్రేయస్సును ప్రసాదించాలని,ఈ రంజాన్ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని,అంతా సుఖసంతోషాలతో జీవించాలని నర్సింహారెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని మండలంలో అన్ని గ్రామాలలోని ముస్లింలు పెద్ద ఎత్తున ఈద్గా ల వద్దకు తరలివచ్చి ప్రార్థనలు చేశారు. ముస్లిం సోదరులు ఒకరినొకరు ప్రత్యేకంగా ఆలింగనం చేసుకున్నారు.

# అటవీ హక్కుల గుర్తింపు చట్టం ఉల్లంఘన

పినపాక, ఏప్రిల్ 01, ప్రజాదర్బార్: ఏజెన్సీలో గిరిజనులకు హక్కు కల్పించబడిన ఈ చట్టం గిరిజనులతో పాటు కొంతమంది గిరిజనేతరులకు కూడా ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు మంజూరు చేశారని జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం సభ్యులు తెలిపారు. ఇంకా కొంతమంది గిరిజనేతరులు అటవీ హక్కులు గుర్తింపు చట్టాన్ని ఉల్లంఘించి పోడునరకి పోడు వ్యవసాయం చేస్తున్నారన్నారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమ మార్గంలో పొందిన పట్టాలను తక్షణమే రద్దు చేయాలని కోరారు. అక్రమంగా సేద్యం చేస్తున్న అటవీ భూములను తక్షణమే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని భూమిలేని పేద ఆదివాసి ప్రజలకు పట్టాలు ఇచ్చి పంచి పెట్టాలనిజాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమం పినపాక మండల కమిటీ మండల అధ్యక్షులు కొమరం శ్రీనుప్రధాన కార్యదర్శి కుర్సం సారయ్య తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ





అల్వాల్, మార్చి 01 (ప్రజా దర్బార్): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేపట్టారని, అన్ని రేషన్ షాపులలో పంపిణీ చేసేందుకు 50 క్వింటాళ్లు చొప్పున ప్రతి దుకాణంలో అందుబాటు లో ఉంచారని, సన్న బియ్యం పక్కదారి పట్టకుండా పౌరసరపర శాఖ తగు ఏర్పాటు చేశారని కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, కాంగ్రెస్ నాయకులు లక్ష్మీకాంతరెడ్డి చెప్పారు. మంగళవారం అల్వాల్ సర్కిల్ లోని రేషన్ షాపుల్లో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి, సిఎల్ యాదగిరి, ఉదయ్ కుమార్, రాజసింహారెడ్డి, నాగేశ్వరరావు, కరుణాకర్, సురేందర్ రెడ్డి, మల్లికార్జున్, శ్రీను, దేవేందర్, సంజీవ, హరి, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో కేంద్ర స్పోర్ట్స్, యువజన వ్యవహారాల శాఖ

# మంత్రిని కలిసిన శాతవాహన ఉపకులపతి



కరీంనగర్ క్రైమ్, ఏప్రిల్ 01(ప్రజాదర్బార్): శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్, ఆచార్య జాస్తి రవికుమార్ రిజిస్ట్రార్, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు హోం శాఖ మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ తో కలిసి కేంద్ర స్పోర్ట్స్, యువజన వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ మన్సుఖ్ మాండవ్య ను కలిసి విశ్వవిద్యాలయానికి ఖేలో ఇండియా పథకం కింద మంజూరు చేసిన నిధులు త్వరగా అందించవలసిందిగా దీనితో విశ్వవిద్యాలయంలోని క్రీడలకు సంబంధించిన మల్టీపర్పస్ భవనమును నిర్మించుకోవడానికి సరైన ఆర్థిక సహకారం లభిస్తుందని తద్వారా విశ్వవిద్యాలయంలో ఇంటర్ కాలేజీ, అంతర్ విశ్వవిద్యాలయాల క్రీడా పోటీలను నిర్వహించుకోవడానికి అనుమతులు లభిస్తాయని, విశ్వవిద్యాలయం క్రీడలలో మరింత ముందుకు సాగడానికి వీలవుతుందని విజ్ఞప్తి చేశారు. ఖేలో ఇండియా నిధులు విశ్వవిద్యాలయానికి మంజూరు చేయడంలో హోం శాఖ మాత్యుల కృషి ఎంతో ఉందని కరీంనగర్ మేయర్ సునీల్ రావు తో కలిసి అన్నారు.

# మల్కాజిగిరిలో సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



మల్కాజిగిరి, ఏప్రిల్ 1, (ప్రజాదర్బార్): మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మంగళవారం మల్కాజిగిరి 140 డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్కాజ్గిరి, ఓల్డ్ నేరేడ్మెట్, భగత్ సింగ్ నగర్ లలో, కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి డివిజన్ అధ్యక్షులు జీడి. సంపత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రేషన్ షాప్ డీలర్ సహాయంతో డివిజన్ లోని ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా పేదలకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాప్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా ఈ పథకం లేదని , తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఈ పథకాన్ని అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఎవరైనా , ఏ రేషన్ దుకాణంలోనైనా ఢీలర్ దొడ్డు బియ్యం ఇస్తే పేదలు ఎవ్వరూ తీసుకోవద్దని,అడిగి మరీ సన్నబియ్యం మాత్రమే తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం, ప్రతి ఒక్కరికి ఆరు కిలోలు వరకూ సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ గౌడ్, సానాది శంకర్, సాయినాథ్ గౌడ్, భాస్కర్, సంజయ్ కుమార్, రాజు, రాజశేఖర్, మోర శ్రీకాంత్ ముదిరాజ్, శోభన్ బాబు, లక్ష్మీపతి, వినయ్ నిరుగొండ, సాయిబాబా, అరుణ్ గోగీకర్, యూత్ నాయ కులు నగేష్, సాయిగౌడ్, సాయినాథ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 2024 25 ఆర్థిక సంవత్సరంలో సరుకు రవాణా రంగంలో
# అత్యుత్తమ పనితీరును కనబరిచిన దక్షిణ మధ్య రైల్వే

**- సరుకు రవాణా విభాగంలో 144. 140 మిలియన్ టన్నుల అత్యుత్తమ సరుకు రవాణాను సాధించింది -మునుపెన్నడు లేని విధంగా 13, 825 కోట్ల సరుకు రవణ ఆదాయంతో అత్యధిక సరుకు రవాణా ఆదాయాన్ని నమోదు చేసుకుంది**








(ప్రజాదర్బార్/హైదరాబాద్) 2024 25 ఆర్థిక సంవత్సరంలో దక్షిణ మధ్య రైల్వే సరుకు రవాణా రంగంలో అత్యుత్తమ పనితీరును కనబరిచింది. సర్కు రవణ ఈ భాగంలో 144.140 మిలియన్ టన్నుల అత్యుత్తమ సరుకు రవాణాను సాధించింది. దక్షిణ మధ్య రైల్వే జోన్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఇదే అత్యుత్తమమైనదని చెప్పవచ్చు. ఈ జోన్ మునిపెన్నడు లేని విధంగా 13,825 కోట్ల రూపాయల సరుకు రవాణా ఆదాయంతో అత్యధిక సరుకు రవాణా ఆదాయాన్ని నమోదు చేసుకుంది. దక్షిణ మధ్య రైల్వే గత ఆర్థిక సంవత్సరం 2024 25 లో సరుకు రవాణా రంగంలో అత్యుత్తమ పనితీరును నమోదుచేసింది. 2023 24 సంవత్సరంలో నమోదైన మునుపటి అత్యుత్తమ ఘనంగాలైన 141. 120 మిలియన్ టన్నులను అధిగమించింది. అంటే జోన్ మునిపెన్నడూ లేని విధంగా మొట్టమొదటిసారిగా సరుకు రవాణాలో 144. 140 మిలియన్ టన్నుల సరుకు లోడింగ్ ను సాధించింది. ఇది 2023 24 సంవత్సరంలో నమోదైన మునిపాటి ఉత్తమ సరుకు రవాణా లోడింగ్ కంటే రెండు శాతం ఎక్కువ. అలాగే సరుకు రవాణా ఆదాయం పరంగా ఈ జోన్ 13,825 కోట్ల రూపాయలుగా నమోదు చేసింది. ఇది 2023 24 లో నమోదైన మునిపట్టి ఉత్తమ సరుకు రవాణా ఆదాయం 13,620 కోట్ల రూపాయల కంటే రెండు శాతం ఎక్కువ. దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది ప్రసాదరణ సమిష్టి కృషి అలాగే అన్ని విభాగాల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఫలితంగా రికార్డు స్థాయి పనితీరును సాధించగలిగింది. ఈ జోన్ లోని ప్రస్తుత సరుకు రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తూనే, సరుకు రవాణా విభాగంలో నూతన ఫలితాలను ప్రవేశపెట్టడం జరుగుతుంది. ఈ దిశలో భాగంగా సరు కు రవాణా వినియోగదారులను ఆకర్షించడానికి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, సరుకు రవాణా టర్మినల్స్ లో పని వాతావరణం, గూడ్స్ చెట్ల మెరుగుదల మొదలైన వాటితో సామర్థ్యాన్ని పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించింది. దీంతో పాటు సరుకు రవాణా వినియోగదారుల నుండి వారి అవసరాలను తీర్చడానికి క్రమం తప్పకుండా అభిప్రాయాలను తీసుకోవడం ద్వారా ఈ అద్భుతమైన విజయం సాధ్యమైంది. 2024 25 ఆర్థిక సంవత్సరంలో దక్షిణ మధ్య రైల్వే మొత్తం సరుకు రవాణాకు దూరపడిన రవాణా వస్తువుల వివరాలు ఇలా ఉన్నాయి: జోన్ల సరుకు రవాణా వ్యవస్థలో ప్రధాన వస్తువు అయినా బొగ్గు ఆర్థిక సంవత్సరం 2024 25 లో 70.14 మిలియన్ టన్నులు ఉండగా గడచిన ఆర్థిక సంవత్సరం అంటే 2023 24 లో 70 510 మిలియన్ టన్నుల లోడింగ్ ను అందించింది. రెండవ అతిపెద్ద రవాణా వస్తువైన సిమెంట్ (క్లింకర్ తో పాటు) ఆర్థిక సంవత్సరం 2024 25 లో 37.604 మిలియన్ టన్నులు ఉండగా గడచిన ఆర్థిక సంవత్సరం 2023 24 లో 36.47 మిలియన్ టన్నుల లోడింగ్‌ను అందించింది. ఇతర ప్రధాన వస్తువులు కూడా అత్యుత్తమ లోడింగ్ సాధించడంలో తమ వంతు వృద్ధిని ప్రదర్శించాయి.– వీటిలో ఎరువులు (7.343 మిలియన్ టన్నులు vs 400 మిలియన్ టన్నులు)– ఆహార ధాన్యాలు (6.658 మిలియన్ టన్నులు vs 7.390 మిలియన్ టన్నులు).– ఇనుప ఖనిజం (5.892 మిలియన్ టన్నులు %జం% 3.750 మిలియన్ టన్నులు).– కంటైనర్లు (2.547 మిలియన్ టన్నులు %జం% 2.390 మిలియన్ టన్నులు).– పెట్రోలియం ఉత్పత్తులు (1.23 మిలియన్ టన్నులు %జం% 1.100 మిలియన్ టన్నులు) అలాగే – ఇతర వస్తువులు (7.638 మిలియన్ టన్నులు %జం% 7.48 మిలియన్ టన్నులు). ఈ అద్భుతమైన విజయంపై ఆపరేషన్ అండ్ కమర్షియల్ బృందం చేసిన కృషిని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ప్రశంసించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా అదే వేగాన్ని కొనసాగించాలని వారికి సూచించారు. రికార్డు స్థాయిలో లోడింగ్ అలాగే ఆదాయాల ద్వారా దక్షిణ మధ్య రైల్వే తన అత్యుత్తమ సరుకు రవాణా పనితీరును సాధించడం, ఈ కీలకమైన విభాగంలో రాణించడానికి జోన్ యొక్క నిబద్ధతను అలాగే వృద్ధిని నడిపించడానికి ఇచ్చిన ప్రత్యేక ప్రాధాన్యతను నొక్కి చెబుతుందని ఆయన అన్నారు.

# పాలమూరులో పడకేసిన పరిశుభ్రత

**- శ్రీకృష్ణ టెంపుల్ గుట్ట కింద 9వ వార్డులో**

**డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్త -కంపు వాసనతో నిండిపోయిన కాలనీ**

మహబూబ్నగర్, (ప్రజాదర్బార్ ఏప్రిల్ 1) మహబూబ్నగర్ పట్టణంలోని శ్రీకృష్ణ టెంపుల్ గుట్ట కింద 9వ వార్డులో పరిశుభ్రత పూర్తిగా లోపించింది. కాలనీలోని వీధులలో చెత్త చెదారం నిండిపోయింది. చెత్తంతా డ్రైనేజీలలో నిండిపోయిన కారణంగా మురికి నీరు ఎక్కడికక్కడ ఆగిపోయి రోడ్లపైకి ఇళ్ల మధ్యలకు ప్రవహిస్తోంది. ఇలా మురికి నీరు నిలిచిపోవడం కారణంగా దుర్వాసన ప్రబలిపోయి ఈగలు దోమలు ఎక్కువై ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అసలు మురికి కాలువలు చెత్తాచెదారం నిండిపోవడంతో వచ్చే దుర్వాసన వల్ల ముక్కుపుటాలు తెగిపోయేంత కంపు వాసన కొడుతోంది. భరించలేని దుర్వాసనములంగా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి...

శామీర్ పెట,ఏప్రిల్ 01(ప్రజా దర్బార్): రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన తుర్కపల్లి జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సిద్దిపేట జిల్లా మామిడ్యాల గ్రామానికి చెందిన పొట్ట ప్రవీణ్ (23) డెలివరీ బాయ్ గా హైదరాబాదులో పనిచేస్తున్నాడు.తన విధులు ముగించుకొని సోమవారం ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వస్తుండగా,తుర్కపల్లి సమీపంలో రాత్రి 10:30 సమయంలో తుర్కపల్లి గ్రామ సమీపంలో తన మొబైల్ కింద పడడంతో ద్విచక్ర వాహనం రోడ్డు పక్కనే ఆపి మొబైల్ తీసుకోబోతుండగా,తుర్కపల్లి వైపు నుండి ఎర్టిగా కారు నడిపే వ్యక్తి అతివేగంతో అజాగ్రత్తగా నడుపుతూ,ప్రవీణ్ ను ఢీకొనడంతో తలకు బలమైన గాయాలు తగిలి మృతి చెందాడు. స్థానికులు ప్రవీణ్ కుటుంబ సభ్యులకు తెలియపరచడంతో,జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఇట్టి విషయంపై పోలీసులు కేసు నమోదు చేసుకొని,మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తము గాంధీ హాస్పిటల్ కు తరలించారు.

# అత్యాచార బాధితురాలికి ప్రభుత్వం అండ గా ఉంటుంది..

## - ఊరుకొండ పేట అత్యాచార ఘటనపై ఆర్ఆర్ తీసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి -బాధితురాలికి అండగా ఉంటామని సీఎం హామీ -వెల్లడించిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

(ప్రజాదర్బార్/జడ్చర్ల)జడ్చర్ల నియోజకవర్గ పరిధిలోని ఉరుకొండ పేట అత్యాచార ఘటనలో బాధితురాలికి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి వెల్లడించారు.

ఈ సంఘటనలో నిందితులు ఎవరైనా, ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని అధికా రులు నాదేశించినట్లు తెలిపారు. ఊరుకొండ పేట ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో ఒక వివాహిత మహిళలపై సామూహిక అత్యాచార సంఘటన స్థలాన్ని పరిశీలించి స్థానిక ఆలయ అధికారులు పోలీసు అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఊరుకొండ పేట ప్రాంతం నుంచి మొదటిసారి జెడ్పిటిసి సభ్యుడిగా గెలిచారని ఆ తర్వాత ఆయన ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతిసారి ఊరుకొండ పేట ఆంజనేయస్వామి ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు జరిపించారని తెలి పారు. దాన్ని కూడా ఎమ్మెల్యే ఎన్నికల్లో తన బి ఫామ్ ను ఆంజనేయస్వామి పాదాల వద్ద పెట్టి పూజించిన తర్వాతనే నామినేషన్ దాఖలు చేశానని చెప్పారు. ప్రాధాన్యత కలిగిన ఈ ఆలయ సమీపంలో జరిగిన ఈ సంఘటనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా పరిగణిస్తున్నారని, ఈ విషయంగా తనతో సీఎం ఫోన్లో మాట్లాడారని అనిరుద్ రెడ్డి వివరించారు. జరిగిన సంఘటనలో ఎనిమిది మంది నిందితులు ఉన్నారని తెలిపారు. అయితే ఏ పార్టీ నాయకులైన సరే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్ని పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ఇప్పుడు రాజకీయాలు ముఖ్యం కాదని బాధితురాలికి న్యాయం చేయడం, అలాగే అండగా ఉ ండడమే ప్రధానమని పేర్కొన్నారు. కొంతమంది ఈ అత్యాచార సంఘటన ఆంజనేయ స్వామి ఆలయానికి సమీపంలో జరిగిందని దుష్ప్రచారం చేస్తున్నారని వాస్తవానికి సంఘటన జరిగిన ప్రాంతానికి ఆలయం చాలా దూరంగా ఉందని ఘటన జరిగిన ప్రదేశం కూడా ఆలయానికి చెందిన భూమి కాదని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే ఊరు కొండ పేట ఆంజనేయ స్వామి ఆలయానికి రాష్ట్రవ్యా ప్తంగా భక్తులు వస్తుంటారని ఆలయం వెనుక వైపున పెద్ద గుట్టలు అటవీ ప్రాంతం ఉన్న కారణంగా ఆలయ పరిసరాలలో రక్షణ చర్యలు మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఆలయ పరిసరాల్లో లైటింగ్ వస్తువులను మెరుగుపరచ డంతో పాటు ఆలయ ప్రాంతానికి చుట్టూ కంచె కూడా ఏర్పాటు చేయాల్సి ఉందని అన్నారు. టయానికి భక్తులు ఎక్కువగా వచ్చే శనివారం రోజున మాత్రమే పోలీస్ పికెటింగ్ ఉంటుందని, మిగతా రోజులు ఉండదని తెలిపారు. ఇలా కాకుండా ప్రతిరోజు కూడా ఒక పోలీస్ ఆలయం వద్ద రక్షణగా ఉండే విధంగా తాము పోలీస్ అధికారులతో మాట్లాడతామని చెప్పారు. జరిగిన సంఘటనపై నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ వైభవ్ గాయక్ వాడితో మాట్లాడామని పోలీసులు ఈ సంఘటనకు సంబంధించిన నిందితుల విషయంలో స్వేచ్ఛగా చర్యలు తీసుకోవాలని వారికి మద్దతుగా ఎవరి నుంచి ఎలాంటి వర్థిల్లు రాకుండా తాము చూసుకుంటామని హామీ ఇచ్చామని తెలిపారు. విలేకరులు అడిగిన వాళ్ళ ప్రశ్నలకు



ఆయన బదిలీస్తూ సామూహిక అత్యాచార సంఘటనకు సంబంధించిన పలు వివరాలు తనకు తెలిసినప్పటికీ బాధితురాలి సంక్షేమం దృష్ట్యా మానవతా దృక్పథంతో ఆ వివరాలను వెల్లడించ లేకపోతున్నామని స్పష్టం చేశారు. ఇలాంటి సంఘటనలు గతంలో కూడా జరిగాయని అయితే వాటిపై ఫిర్యాదు చేయడానికి కూడా బాధితులు ముందుకు రాలేదని తనతో కొందరు స్థానికులు చెప్పారని ఈ విషయాలపై పోలీసు లోతుగా దర్యాప్తు చేస్తున్నారని ఎమ్మెల్యే వెల్లడించారు. ముఖ్యంగా గంజాయి లాంటి మాదకద్రవ్యాలు మత్తుపదార్థాల కారణంగా యువత పెడదోవ పడుతుందని ఊరు కండపేట సంఘటనలో నిందితులు కూడా పాతికేళ్లలో పు వయస్సు ఉన్న వారేనని చెప్పారు. తమ ప్రభుత్వం గంజాయి లాంటి మాదకద్రవ్యాలను ఉక్కు పాదంతో అణిచివేయడానికి కృతనిశ్చయంతో ఉందన్నారు. వీటి గురించి తెలిసిన ప్రజల ప్రభుత్వానికి సమాచారం ఇస్తేనే చర్యలు తీసుకోవడానికి వీలవుతుం దని, తెలిసినా కూడా చెప్పకపోతే వాటిని కట్టడి చేయడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. జరిగిన సంఘటనలో అధికారుల ప్రమేయం ఉందని తెలిపే వారు కూడా జైలుకుపోవడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ సంఘటనలో కీలక పాత్ర పోషించినట్లు చెప్పబడుతున్న ఆలయ తాత్కాలిక ఉద్యోగిని ఇప్పటికే ఉద్యోగం నుండి తొలగించడం జరిగిందన్నారు. ప్రస్తుత ఆలయ ఈవో వచ్చిన తర్వాతనే అవినీతి తగ్గిందని ఆలయానికి నూతనంగా నియమించిన పాలకమండలి బాధ్యతలు చేపట్టిన తర్వాతనే ఆలయ పరిసరాలలో సీసీటీవీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. బాధితురాలికి న్యాయం చేస్తామని ఆమె కుటుంబానికి అండగా ఉంటామని ఆయన పునరు ద్ఘాటించారు.

## బెట్టింగ్ మరియు ఆన్ లైన్ గేమింగ్ లకు

# దూరంగా ఉండండి, ప్రాణాలతో ఆటలాడుకోకండి

### - జిల్లా ఎస్పీ డి జానకి హెచ్చరిక

(ప్రజా దర్బార్ /మహబూబ్నగర్):బెట్టింగ్ అలాగే ఆన్లైన్ గేమ్ లకు దూరంగా ఉండాలని, ప్రాణాలతో ఆటలాడుకోకుండానే జిల్లా ఎస్పీ డి.జానకి ఒక ప్రకటనలో హెచ్చరించారు. యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, నిషేధిత గేమింగ్ ప్లాట్ ఫామ్స్, అలాగే ఐపీఎల్ బెట్టింగ్లకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. తక్కువ సమయంలో ఎక్కువ మొత్తం సంపాదించాలని దురాశతో యువత ఈ అక్రమ గేమింగ్, బెట్టింగ్ యాప్స్ లకు బానిసలుగా మారి, ఆర్థికంగా నష్టపోవడంతో పాటు, చివరకు ప్రాణాలు కోల్పోతున్నారని ఎస్పీ ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్ లైన్ బెట్టింగ్, ప్లే కార్డ్స్, ఇతర గేమింగ్ యాప్స్ పై తెలంగాణ పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిందని, ఆధునిక సాంకేతిక సాయంతో ఇటువంటి అక్రమ కార్యకలాపాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఐపిఎల్ బెట్టింగ్ వలన యువత పెద్ద మొత్తంలో అప్పుల్లో కూరుకుపోయి మానసికంగా ఒత్తిడికి గురై, తప్పుడు నిర్ణయాలు తీసుకునే ప్రమాదం ఉందని ఎస్పీ హెచ్చరించారు. బెట్టింగ్ నిర్వహించే వారి కార్యకలాపాలను కర్తడి చేసేందుకు పోలీస్ శాఖ కఠిన నిగా పెట్టిందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారు ఆన్లైన్లో చేసే కార్యకలాపాలను గమనించాలని సూచించారు. రోజువారి ఆచరణను గమనిస్తూ అవసరమైన సందర్భాల్లో మార్గ నిర్దేశం చేయాలని సూచించారు. బెట్టింగ్ నిర్వహిస్తే కఠిన చర్యలు:బెట్టింగ్ నిర్వాహకులకు హెచ్చరిక..క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్ యాప్స్, అలాగే ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకండి బెట్టింగ్ యాప్లను ఉపయోగించడం ద్వారా వ్యక్తిగత సమాచారం, బ్యాంకు అకౌంట్ వివరాలు సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉ




ండి ఏవైనా బెట్టింగ్ కార్యకలాపాల గురించి పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉ ంచుతామని ఎస్పీ తెలిపారు. జీవితాన్ని బెట్టింగ్ బందీ చేయకండి.. భవిష్యత్తును రక్షించుకోండి అని.. ఎస్పీ తెలిపారు.